రాగం: యమన్ కళ్యాణి

తాళం: ఆది

హరినామము కడు ఆనందకరము
మరుగవో మరుగవో మరుగవో మనసా

1. నళినాక్షుని శ్రీనామము
కలిదోషహరము కైవల్యము
ఫలసారము బహుబంధమోచనము
తలచవో తలచవో తలచవో మనసా

2. నగధరునామము నరకహరణము
జగదేకహితము సమ్మతము
సగుణనిర్గుణము సాక్షాత్కారము
పొగడవో పొగడవో పొగడవో మనసా

3. కడగి శ్రీవేంకటపతి నామము
బడిబడినే సంపత్కరము
అడియాలంబిల నతిసుఖమూలము
తడవవో తడవవో తడవవో మనసా